ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లికృష్ణారావు

## రాహుల్ ప్రధాని కావడం ఖాయం

- ఆరు గ్యారెంటీల్లో ఐదు పథకాలు అమలు చేశాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఏప్రిల్ 22 : ప్రజల ఆ కాంక్ష మేరకు దేశ వ్యాప్తంగా అత్యధిక ఎంపీ స్థానాల్లో గెలిచి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా సోమవారం మండలంలోని సింగవట్నం, జావాయిపల్లి, ఎన్మన్‌బెట్ల, సోమశిల గ్రామాల్లో మంత్రి జూపల్లి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎన్మన్‌బెట్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలాగైతే విజయం సాధించిందో.. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాల్లో 15 స్థానాల్లో గెలుస్తామన్నారు. దీంతో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదు పథకాలు ప్రారంభించినట్లు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు, మాజీ సర్పంచులు వెంకటస్వామి, మండ్ల కృష్ణయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే పూజలు

ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 22 : తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామంలోని బుగ్గా వేంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పాల్గొన్ని పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణానికి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.50లక్షలు మంజూరు చేశామన్నారు. ఈ ఆలయ పునర్నిర్మాణంలో గ్రామస్తులు తమ వంతు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మర్రిని సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలను దగా చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్

- బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు దేవనికుమార్ మాదిగ

విలేకరులతో మాట్లాడుతున్న దేవనికుమార్ మాదిగ

కొల్లాపూర్, ఏప్రిల్ 22 : కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలను దగాచేస్తున్నాయని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు దేవనికుమార్ మాదిగ ఆరోపించారు. సోమవారం ఆపార్టీ నాయకులతో కలిసి ఆయన స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చుతామని ఆపార్టీ అగ్రనాయకులే చెబుతున్నారని, అలాంటప్పుడు ఆ పార్టీని ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు కూడా లేకుండా పోతాయని, దీంతో ప్రజల బతుకులు పెన్నెంలో నుంచి పొయ్యిలో పడినట్లవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తప్ప ప్రజలకు ఇంత వరకు ఏమి చేయలేదన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి పోటీ చేయించ డం చూస్తే, స్థానిక నాయకులు హస్తం పా ర్టీలో సమర్థులు, అర్హత ఉన్న నాయకులు లేరా అని ఆయన ప్రశ్నించారు.బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ రాజకీయ అనుభవజ్ఞుడు కాదని, తండ్రి రాములు ఎంపీగా ఉండి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పేదింటిలో పుట్టి ఐపీఎస్ అధికారిగా ఎదిగి పోలీస్‌శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, నెలకు రూ. 2.60లక్షల వేతనాన్ని వదులుకొని, జన్మనిచ్చిన గడ్డకు ప్రజా సేవచేయాలన్న తలంపుతో స్థానికుడైన బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. పని చేసే సత్తా ఉన్న నాయకుడు ప్రవీణ్‌కుమార్ కారుగుర్తుకు ఓట్లు వేయించి గెలిపించి పార్లమెంట్‌కు పంపుకుందామని ఆయన పేర్కొన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం

చేగుంటలో ప్రచారం చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్

తిమ్మాజిపేట, ఏప్రిల్ 22 : తిమ్మాజిపేట మండలంలోని చేగుంట, గొరిట గ్రామాల్లో బీజేపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో కేంద్రంలో ప్రధాని మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి మరోసారి బీజేపీకి ఓటు వేసి మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దిలాపాచారి, సుధాకర్‌రెడ్డి, యశ్వంత్, బాల్‌రెడ్డి, ప్రవీణ్, బాలయ్య, ఉమాదేవి, శివ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340425
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 22 : ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. నాగర్‌కర్నూల్ ఉన్న సీఐ కార్యాలయాన్ని నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్ ఎడమ పక్కన ఉన్న బిల్డింగ్‌లోకి మార్చి మొక్కను నాటి కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కుర్చిలో సీఐ కణకయ్యను కూర్చోబెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి నుంచి కొత్త సీఐ కార్యాలయం నుంచి సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజల ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. పోలీసులు తన విధులపట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ భరత్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కణకయ్య, ఎస్సైలు.,. పోలీసు కానిస్టేబుళ్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

## పాఠశాలలో రిపోర్టు చేయాలి

- డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 22 : జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని సర్దుబాటుపై ఉప నియామకం ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో కొనసాగుతున్న ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరం మంగళవారం పాఠశాలల చివరి పని రోజున తమతమ మాతృ పాఠశాలల్లో రిపోర్టు చేయాలని డీఈవో గోవిందరాజులు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం వివిధ పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీల ఆధారంగా పని సర్దుబాటుపై ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై కొనసాగుతున్న ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాలలో రిపోర్టు చేయని ఉపాధ్యాయుల జీతాలు నిలిపేస్తామని ఆయన పేర్కొన్నారు.

## కొనసాగుతున్న అంజన్న ఉత్సవాలు

అమ్రాబాద్, ఏప్రిల్ 22 : పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి ఆలయ అర్చకులు శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. సోమవారం ఉత్సవాలలో భాగంగా ద్వాదశపూజ, హోమం, మన్యసూక్త హోమం, గవ్యాంతరపూజ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ ఈవో రంగాచారి తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జైపాల్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 22 : రాజ్యాంగం రూపొందించడంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు అన్నారు. రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాన్యాయసేవా అధికార జిల్లా కోర్టులె సోమవారం బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ సెక్రటరీ అథారిటీ సబిత, న్యాయవాదులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో జాగ్రత్తలను తీసుకోవాలి

- రెడ్‌క్రాస్ జిల్లా సెక్రటరీ రమేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 22 : వేసవికాలంలో జాగ్రత్తలను తీసుకోవాలని రెడ్‌క్రాస్ జిల్లా సెక్రటరీ రమేశ్‌రెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ పరిధిలోని దేశిటిక్యాలలో వృద్ధులకు సంచార వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశిటిక్యాల వార్డులోని వైద్య శిబిరం ఏర్పాటు చేసి 64 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ రె డ్‌క్రాస్ కన్వీనర్ కుమార్, పర్యవేక్షణాధికారి కేశవులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు మందులు అందజేస్తున్న రమేశ్‌రెడ్డి

## నామినేషన్ పత్రాల అందజేత

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న అభ్యర్థులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 22 : పలువురు ఎంపీ అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు అందజేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి తరపున వారి సతీమణి రాజబన్సీదేవి మల్లు రెండోసెట్టు నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి చాంబర్‌లో కలెక్టర్‌కు అందజేశారు. అదేవిధంగా అలెయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా రవి ఒకసెట్టు నామినేషన్ పత్రాన్ని, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ప్రసంగి ఒక సెట్టు నామినేషన్ పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రెండో సెట్టు నామినేషన్‌లను సోమవారం రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నామినేషన్‌లో ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీవో

కల్వకుర్తి, ఏప్రిల్ 22 : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని డీసీవో రఘునాథరావు ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రం వ ద్దకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ సీఈవో వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభా స్థలం పరిశీలన

బిజినేపల్లి, ఏప్రిల్ 22: మండల కేంద్రంలో ఏర్పాటు చేసే సీఎం సభ స్థలాన్ని సోమవారం ఐజీ సుధీర్‌బాబు పరిశీలించారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జరిగే బహిరంగసభ ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సభ కువచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సి బ్బంది పనిచేయాలని సూచించారు. సభాప్రాంగణం వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నాగశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

### ఘనంగా అంకురార్పణ

తాడూరు, ఏప్రిల్ 22 : మండలంలోని గోవిందాయిపల్లిలోని వేంకటేశ్వరస్వామికి సోమవారం అంకురార్పణ నిర్వహించినట్లు ధర్మకర్త రాఘవేంద్ర రావు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు అభిషేకం, నవగ్రహ పూజా, హోమం, కల్యాణం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహిస్తామన్నారు. 24నరథోత్సవం, 25న సాయంత్రం బండ్ల ఊరేగింపు, 26న అమృతస్నానం ఉంటుందన్నారు.

## మొక్కలు నాటాలని విద్యార్థుల ర్యాలీ

కొల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కొల్లాపూర్, ఏప్రిల్ 22 : మొక్కలు నాటండి ప ర్యావరణాన్ని పరిరక్షించండంటూ ఏషియన్ డై మండ్ స్కూల్ విద్యార్థులు సోమవారం ధరిత్రి దినోత్సవం సందర్భంగా పట్టణంలో నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ క్యాథరీన్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 24న మైనార్టీ గురుకుల పాఠశాలకు ఎంపిక

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలోని స్థానిక గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న నాన్ మైనార్టీ విద్యార్థులకు ఈనెల 24వ తేదీన లక్కీడిప్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుంకన్న సోమవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9:30గంటల నుంచి లక్కీడిప్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలకు సంబంధించి డిప్ ఉంటుందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే హాజరు కావాలని తెలిపారు.

# తిప్పారెడ్డిపల్లిలో చోరీ

- మూడుతులాల బంగారం, 75 తులాల వెండి
- నగదు అపహరణ
- విచారణ చేపట్టిన పోలీసులు

వంగూరు, ఏప్రిల్ 22 : మండలంలోని తిప్పారెడ్డిపల్లిలో ఓ ఇంట్లో జరిగిన చోరీలో బంగారం, వెండితో పాటు కొంతనగదును అపహరించుకుపోయిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. తిప్పారెడ్డిపల్లిలో పిట్టలరాములు తన భార్య, కుమారుడు, కూతురుతో కలిసి ఆదివారం రాత్రి ఇంటి బయట నిద్రించారు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి దూరి మూడుతులాల బంగారం,75 తులాల వెండి, కొంత నగదును దొంగిలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. చోరీ చేసిన వ్యక్తి బయటికి వెళ్లిపోయే సమయంలో కోడలు మెడలో వున్న బంగారుతాడును లాగుతుండగా దీంతో ఆమె కేకలు వేసింది. దీంతో అందరూ లేచే సరికి ఆగంతకుడు పారిపోయాడు. గర్భిణీ అయిన కోడలు మంచంపై నుంచి కింద పడటంతో తీవ్రంగా నొప్పి వచ్చింది. వెంటనే ఆమెను దేవరకొండ దవాఖానకు తరలించారు. సోమవారం ఎస్సై మహేందర్ తన సిబ్బందితో గ్రామానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ వెల్లడించారు.

వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

- హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే, ఎంపీ

ఊర్కొండ, ఏప్రిల్ 22 : నేడు నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశానికి నాయకులు, పార్టీశ్రేణులు హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నేడు ఉమ్మడి మిడ్జిల్, ఊర్కొండ మండలాల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. మిడ్జిల్‌లో ఎంవీఎస్ గార్డెన్‌లో సాయంత్రం 3.30 గంటలకు ఉంటుందన్నారు. కావున గ్రామాల అధ్యక్షులు, వివిధశాఖల అధ్యక్షులు, యూత్‌వింగ్‌లు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కనుల పండువగా హనుమాన్ జయంతి

కల్వకుర్తి, ఏప్రిల్ 22 : పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మూడురోజులపాటు నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. సోమవారం రెండో రోజు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

## నేటినుంచి సమ్మర్ క్రికెట్‌క్యాంప్

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 22 : పట్టణంలోని స్టేడియం గ్రౌండ్స్‌లో కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మర్‌క్రికెట్ క్యాంప్ ప్రారంభిస్తునట్లు నిర్వాహకుడు సుధాకర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటలకు క్యాంప్ ప్రారంభించనున్నారని, ఆసక్తిగల క్రీడాకారులు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## పౌరాణిక నాటకాలకు పూర్వవైభవం

విరాళం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కొండల్‌యాదవ్

వెల్దండ, ఏప్రిల్ 22 : గ్రామాల్లో నిర్వహించే పౌరాణిక నాటకాలకు పూర్వవైభవం తీసుకరావాలని బీఆర్ఎస్ జిల్లా యువనేత కొండల్‌యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని పోతెపల్లిలో నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి పౌరాణిక నాటక ప్రదర్శనకు వారు రూ.15 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బుచ్చయ్యగౌడ్, బక్కయ్యగౌడ్, చంద్రయ్య, చిన్నజంగయ్య తదితరులు ఉన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 22 : ఉమామహేశ్వరాలయాన్ని సోమవారం తాడూరు మండల కేంద్రానికి చెందిన జనంపల్లి మనోహర్, రాజు సత్యనారాయణ, శ్రీలక్ష్మి సందర్శించి స్వామి వారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తమ వంతుగా ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానానికి జనంపల్లి జయలక్ష్మి జ్ఞాపకార్థంగా రూ,25,116లు విరాళాన్ని ఆలయ చైర్మన్ సుధాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, ప్రధాన అర్చకుడు వీరయ్యశాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు. కాగా : ఉమామహేశ్వరాలయంలో నిత్యాదాన విరాళాల లెక్కల్లో అవకతవకలు జరిగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు సోమవారం ప్రకటనలో తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పుష్పరథం ఊరేగింపు

లింగాల, ఏప్రిల్ 22 : స్థానిక కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పుష్పరథము (చిన్నతేరు)ను భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని గ్రామంలోని ప్రధాన విధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఆలయ నిర్మాణ పనులు

పెంట్లవెల్లి, ఏప్రిల్ 22 : మండల కేంద్ర సమీపంలోని బసవయ్య తోటలో వెలసిన ఆభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులు దాతల సహకారంతో ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆలయ పూజారి లోకేశ్ సోమవారం తెలిపారు. దాతలు ఆలయ నిర్మాణంలో పాలు పంచుకోని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## తాసీల్దార్‌కు ఫిర్యాదు

కొల్లాపూర్, ఏప్రిల్ 22 : పట్టణంలోని పదో వార్డులో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ స్వార్థప్రయోజనాల కోసం సమీపంలో ఉన్న కావలోనికుంట చెరువు తూంను మూసివేయించారని, దీన్ని తెరిపించాలని కోరుతూ ఆ కాలనీవాసులు సోమవారం కొల్లాపూర్ తాసీల్దార్ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో యువకులు బాబా, శివ తదితరులు ఉన్నారు.

## కేసు నమోదు

తిమ్మాజిపేట, ఏప్రిల్ 22 : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో కోళ్లషెడ్ నిర్మాణ విషయంలో వివాదంలో దాడిచేసిన వ్యక్తులపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన వెంకటయ్య, అతని కుటుంబ సభ్యులపై ఈనెల20న అదే గ్రామానికి చెందిన వ్యక్తులు దాడిచేయగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలేమియాతోపాటు మరి కొంత మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

బిజినపల్లి, ఏప్రిల్ 22 : రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకున్నది. ఎస్సై నాగశేఖర్ రెడ్డి కథనం మేరకు వనపర్తి నుంచి నాగర్‌కర్నూల్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు, బిజినపల్లి నుంచి వనపర్తి వైపు వెళ్తున్న తుఫాన్ బిజినపల్లి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో తుఫాన్‌లో ఉన్న అనితకు తీవ్ర గాయాలు కాగా లక్ష్మమ్మ, దేవిజ, స్వాతిలకు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం 108 సమాచారమిచ్చి నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వడదెబ్బతో రైతు మృతి

బిజినపల్లి, ఏప్రిల్ 22: వడదెబ్బతో ఓ రైతు మృ త్యువాత పడిన ఘటన మండలంలోని సల్కర్‌పేట లో ఆ దివారం రాత్రి చోటుచేసుకున్నది. స్థానికులు కథనం మేరకు గ్రామానికి చెందిన సైదులు (46) ప్ర తినిత్యం లాగానే తన పొలం వద్దకు వెళ్లాడు. పనులు ముగించుకొని పొలం నుంచి తిరిగి సాయంత్రం ఇం టికి చేరుకున్నాడు. అనంతరం ఇంటివద్ద అకస్మాత్తు గా మృతి చెందాడు. మృతుడికి భార్య సరోజ, ఇద్దరు సంతానం కలరని తెలిపారు.